ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 28 మార్చి 2026

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు






## భారీగా పాల్గొన్న భక్తులు

**ప్రజావినికిడి,(తార్నాక):**
ప్రతి సంవత్సరం శ్రీరామనవమి వేడుకలు అంటే దేశంలో ప్రతి ఇంట్లో పండగ వాతావరణం ఉంటుంది. దానితోపాటు హిందువులలో విపరీతమైన దేశభక్తి, దైవభక్తి ఏర్పడతాయి. తార్నాక విజయపురి కాలనీలోని శ్రీ బాల ప్రసన్న ఆంజనేయ శివాలయంలో శ్రీరామ నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీరాముడు సీతమ్మకు కళ్యాణం నిర్వహించారు. కొంతమంది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది.
ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాద వితరణ చేపట్టి, వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం శాంతియుతంగా, భక్తిమయ వాతావరణంలో సాగింది.

# వైభవంగా పాలమాకుల లో సీతారాముల కళ్యాణం





**ప్రజావినికిడి, (శంషాబాద్):**
శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం గ్రామ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి ముందుగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తూ భజనపరులతో కీర్తనలు చేసుకుంటూ మేల తాళాలతో ఊరేగించి హనుమాన్ దేవాలయం వద్ద స్వామివారి కళ్యాణం వైభవంగా చేపట్టారు. స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు, సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ సమర్పించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో సీతారాముల కళ్యాణం మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు భక్తులు కళ్యాణ మహోత్సవం తిలకించడంతోపాటు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల ఉప సర్పంచ్,వార్డు సభ్యులు గ్రామస్తులు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రషీద్ గూడ లో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం..





**ప్రజావినికిడి, (శంషాబాద్): మార్చి 27,**శంషాబాద్ కేంద్రంలోని రషీద్ గూడ లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం రషీద్ గూడ గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం లో జగన్మోహన్ రెడ్డి, దవణాకర్ గౌడ్ పాల్గొని అంగరంగ వైభవంగా చేపట్టారు. గ్రామంలోని ప్రజలు చిన్నారులు మహిళలు పెద్ద ఎత్తున ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కళ్యాణ మహోత్సవానికి ముందుగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరు వాడవాడలా ఊరేగిస్తూ భజనపరులతో కీర్తనలు చేసుకుంటూ మేళ తాళాలతో ఊరేగించి హనుమాన్ దేవాలయం వద్ద స్వామివారి కళ్యాణం వైభవంగా చేపట్టారు. స్వామి వారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమంచేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ ముత్యం రెడ్డి, వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, భుజంగారెడ్డి, యాదిరెడ్డి, దవణాకర్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, రవి,శ్రీను, కుమార్,శ్రీహరి, అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,ఎం మోహన్ రెడ్డి,సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మ అనాధ ఆశ్రమం ట్రస్ట్, నాగమద్దయ్య కల్చరల్ సేవా అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా చలివేంద్రం ప్రారంభం






**ప్రజావినికిడి ,(నాగోల్):**
నాగోల్ ఆనంద్ నగర్ లోని భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా అమ్మ అనాధ ఆశ్రమం ట్రస్ట్, నాగమద్దయ్య కల్చరల్ సేవా అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ ప్రముఖ సామాజికవేత్త, బిజెపి కల్చరల్ సెల్ కన్వీనర్ డాక్టర్ మల్లెపూల వెంకటరమణ ఆధ్వర్యంలో తన తండ్రి నాగ మద్దయ్య జ్ఞాపకార్థం శుక్రవారం నాడు చలివేంద్రం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా వల్లూరి ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి.ఆర్ శ్రీనివాస్ రాజు విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇక్కడ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న డాక్టర్ మల్లెపూల వెంకటరమణ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతేకాకుండా ఆయన చేసే సేవా కార్యక్రమాలు ఎంతోమందికి ఆదర్శప్రాయంగా ఉంటాయని అన్నారు. ఇలాగే ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు సహాయం చేస్తూ భవిష్యత్తులో ఇంకా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం కూడా డాక్టర్ మల్లెపూల వెంకటరమణ సేవలు గుర్తించి ఒక మంచి నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని సూచించారు. ఈ చలివేంద్రాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్ మల్లెపూల వెంకటరమణ మాట్లాడుతూ,గత 21 ఏళ్ల నుండి ఇక్కడ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ వేసవికాలంలో ప్రజల దప్పికను తీరుస్తున్నానని అన్నారు. సేవా కార్యక్రమాలు చేయడం నా చిన్నప్పటినుండి ఎంతో ఇష్టమని, మానవసేవే మాధవసేవ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సమాజసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ చలివేంద్రాన్ని ఈ పరిసర ప్రాంత ప్రజలు, కాలినడకన నడిచే బాటసారిలు, ఆర్టీసీ కార్మికులు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సిందిగా సూచించారు. ఇక్కడికి విచ్చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సన్మాన కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తాళ్ల లింగం, దేవానందం, సామాజిక వేత్త సురేష్,రమేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## జుకల్ లో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

### గ్రామ సర్పంచ్ రాళ్ల బండి అయిలమ్మ, తనయుడు రాళ్ల బండి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో కళ్యాణం..




**ప్రజావినికిడి, (శంషాబాద్): మార్చి 27:**శంషాబాద్ మండల కేంద్రంలోని జుకల్ గ్రామం లో శ్రీ రాములవారి కళ్యాణం జూకల్ సర్పంచ్ రాళ్ల బండి ఐలమ్మ తనయుడు రాళ్ల బండి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని తిలకించారు, ఈ కళ్యాణానికి ముందు స్వాములవారిని గ్రామంలో ర్యాలీగా తీసుకువచ్చి రాముల వారి కళ్యాణం చేయడం జరిగింది, ఈ కళ్యాణ మహోత్సవానికి స్థానిక ప్రజలు హాజరై స్వామివారి కల్యాణి తిలకించారు, రాముల వారి కళ్యాణం వేద పండితుల మధ్య సీతారాముల విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి రాములవారితో సీతమ్మ మెడలో వేద పండితుల సమక్షంలో తాళి కట్టించారు ఈ కమనీయమైన వేడుకను చూసి భక్తులు తరించిపోయారు ఈ శ్రీరామనవమి సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని సీతమ్మ రాములవారిని మనస్ఫూర్తిగా ఆశీర్వాదం కోరుకున్నారు, కల్యాణ మహోత్సవం అనంతరం అక్కడికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో రాళ్ళబండి ప్రసాద్ గౌడ్, ఏనుగు మురళీదార్ రెడ్డి, ఏనుగు మదన్ మోహన్ రెడ్డి, వార్డు మెంబర్స్, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫరూక్నగర్ మండల్ దూసకల్ గ్రామం అభయాంజనేయ స్వామి దేవాలయం లో శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలు

### ప్రజలందరికీ శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపినమాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

### అభయాంజనేయ స్వామి సీతారాముల కళ్యాణం కమనీయం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
దూసకల్ గ్రామంలో అభయాంజనేయస్వామి సీతారాముల కళ్యాణంవివాహ వేడుకలకు హాజరైన చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పరమ పవిత్రమైన శ్రీరామనవమి మహోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ స్వప్న చందుయాదవ్ ,డిప్యూటీ సర్పంచ్ అయినాల కుమార్ వార్డ్ నెంబర్,అయినాల రవి లింగారం మహేష్ గోవర్ధన్ లింగారం యాదయ్య , గడిగేనందు గౌడ్. అన్నారం లక్ష్మయ్య ,గడిగే ఆంజనేయులు ఎండి ఫయాజ్,అన్నారం యాదయ్య,నవీన్ రెడ్డి సట్లపల్లి మల్లేష్ యాదవ్ మల్లెలఅశోక్ ముదిరాజ్ అయినాల మహేందర్.మల్లెల రాజు,ఎండి నజీర్ పాల్గొన్నారు ధర్మం,న్యాయం, నిజాయితీకి ప్రతీకగా నిలిచిన శ్రీరామచంద్ర ప్రభువు ప్రజలందరికీఆ ధర్మస్వరూపుడు చూపిన మార్గంలో నడుస్తూ,మన జీవితాల్లో సత్యం, సహనం, కర్తవ్యబద్ధతను అలవర్చుకుని ఆదర్శ జీవితం గడపాలని, శ్రీరామచంద్రుని కృపాకటాక్షాలతో ఈ పవిత్రమైన శ్రీరామనవమి మహోత్సవం అందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం,ఐశ్వర్యం నింపాలని అంటూ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

## శ్రీ రాముని ఆదర్శాలను,ధర్మాన్ని సమాజానికి చాటిచెపుదాం : ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### శ్రీరాముని శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**శ్రీరామనవమి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో హిందూవాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ శోభాయాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ రాముని ఆదర్శాలను,ధర్మాన్ని సమాజానికి చాటిచెప్పుదామని అన్నారు. శ్రీరాముడు ధర్మానికి,నిజాయితీకి,ఆదర్శవంతమైన వ్యక్తిత్వానికి ప్రతిరూపమని ఆయన మార్గాన్ని ప్రతి ఒక్కరము ఆచరించి ముందుకెళ్దామని యువతను ఉద్దేశించి అన్నారు. ఈ శోభయాత్రలో కౌన్సిలర్లు అనిత రఘునాథ్ యాదవ్,పిల్లి శారద శేఖర్,ఎస్పీ శివ,మాజీ పిఎసిస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ నందకిషోర్,నాయకులు నక్కల వెంకటేష్,శేరి శ్రీనివాస్ రెడ్డి,దినేష్ సాగర్ హిందూవాహిని సభ్యులు,యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారామ కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(నాగోల్):**శ్రీరామనవమి సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నాగోల్ డివిజన్ నందు జరిగిన సీతారామ కళ్యాణంలో పాల్గొన్నారు.

